క్లుప్తంగా

వేడుకగా సత్యసాయి జయంతి



నగర సంకీర్తనలో పాల్గొన్న చిన్నారులు

మాడుగుల: స్థానిక మోదమాంబ కాలనీలో భగవాన్ సత్యసాయి 98వ జయంతిని వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బాలవికాస విద్యార్థులు బుధవారం నగర సంకీర్తన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస్ గురువులు ఎం.చంద్రకళ, సీహెచ్.సరస్వతి, సమితి ప్రతినిధులు పుట్టా బలరామ్, రాజు కొండ తదిరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆవాస యోజన వారోత్సవాలు



రోలుగుంటలో ర్యాలీ నిర్వహిస్తున్న గృహనిర్మాణ శాఖ అధికారులు, సిబ్బంది

రోలుగుంట: ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస యోజన పథకంవారోత్సవాలను మండలం కేంద్రం రోలుగుంటలో హౌసింగు ఏఈ డి.ప్రేమానందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలసి బుధవారం ర్యాలీ చేశారు. అనంతరం హౌసింగ్ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి బి.వరప్రసాద్ మాట్లాడుతూ ఈ పథకం కింద మండలంలో 408 మందిని ఎంపిక చేసినట్టు చెప్పారు.

ఓటరు జాబితా సవరణలో నిర్లక్ష్యం వద్దు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో జయరాం

మాకవరపాలెం: ఓటరు జాబితా సవరణలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని నర్సీపట్నం ఆర్డీవో జయరాం ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి చెందిన, గ్రామం విడిచి వెళ్లిన వారి ఓటర్ల పేర్లు జాబితాలో ఉంటే వాటిని పూర్తి ఆధారాలతో తొలగించాలన్నారు. 18 ఏళ్లు పూర్తయిన వారికి అవగాహన కల్పించి ఓటు హక్కుకు దరఖాస్తులు చేయించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, డీటీలు శంకర్, కృష్ణమూర్తి, ఆర్ఐ జెట్టి, ఏఎస్‌వో రామకృష్ణ పాల్గొన్నారు.

26న నాక్ సాధన సమావేశం

చోడవరం రూరల్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నాక్ గుర్తింపు సాధన కోసం ఈ నెల 26న పూర్వ విద్యార్థులతో సమావేశం నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. నాక్ బృందం కొద్ది రోజుల్లో కళాశాలను సందర్శించనున్నదని దీని కోసం తగు సలహా సూచనలు అందివ్వడానికి కళాశాల పూర్వ విద్యార్థుల కలయికకు సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు.

ఓటర్ల జాబితా తయారీలో ప్రత్యేక శ్రద్ధ



సమావేశంలో పాల్గొన్న ఈఆర్‌వో మాధవి, తహసీల్దార్ రమేష్‌బాబు

కె.కోటపాడు: ఓటర్ల జాబితా తయారీలో బీఎల్‌వోలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని మాడుగుల నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జె.మాధవి సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం తహసీల్దార్ జె.రమేష్‌బాబు అధ్యక్షతన బీఎల్‌వోలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. డబుల్ ఎంట్రీ, మరణించిన ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించాలని చెప్పారు. డిప్యూటీ తహసీల్దార్ డి.రమేష్, రీసర్వే డీటీ సూరి, ఎంఆర్ఐ జానకి తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ కలలకు ప్రతిరూపాలు



నాపేరు కోరుకొండ ఆదిలక్ష్మి. మాది గాదిరాయి గ్రామం. కిలోమీటరు దూరంలో ఉన్న జేడీపేట సచివాలయం పరిధిలో మా ఊరు ఉంది. గ్రామ సచివాలయ వ్యవస్థ వచ్చిన తర్వాత మా బతుకులు బాగుపడ్డాయి. సచివాయంలో దరఖాస్తు చేసుకుంటే చాలు ఇంటి వద్దకే సేవలందుతున్నాయి. మా గ్రామంలోనే సుమారు రూ.2.50 లక్షల విలువ గల ఇంటి స్థలం మంజూరైంది. వైఎస్సార్ చేయూత రూ.18,750 వచ్చింది. నాకు ప్రతి నెల రూ 2,750 వితంతు పింఛన్‌ను ఇంటి వద్దే అందజేస్తున్నారు. డ్వాక్రా రుణ మాఫీ నాలుగు విడతల్లో రూ.50 వేలు వచ్చింది. గ్రామంలోనే టిఫిన్ కొట్టు పెట్టుకుంటే జగనన్న తోడు ద్వారా రూ.10 వేలు వడ్డీ లేకుండా అందజేశారు. నా కుమార్తెలకు సచివాలయంలోనే జగనన్న సురక్ష ద్వారా కుల ధ్రువీకరణపత్రాలతో పాటు ఇతర పత్రాలు ఉచితంగా అందజేశా రు. ఏదైన కారణంతో పథకాలు ఆగితే సచివాలయానికి వెళ్తే సరి చేస్తున్నారు. అన్ని పనులు గ్రామంలోనే అవుతుండడం చాలా ఆనందంగా ఉంది.

గ్రామ సచివాలయాలు వేదికగా అన్ని ప్రభుత్వశాఖలు పల్లెల్లోనే ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. ఉద్యోగుల కోసం ఎదురుచూసే పరిస్థితి మారి ఉద్యోగులే వారి వద్దకు వెళ్లి అవసరాలు తీర్చడంతో పాటు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందజేస్తున్నారు. గ్రామ, వార్డు సచివాలయాలతో విప్లవాత్మక పాలనకు రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఒక్కో సచివాలయంలో 11 మంది ఉద్యోగులను నియమించి, గ్రామాల్లోనే సేవలందిస్తోంది. దీంతో గ్రామ సచివాలయాలు గాంధీజీ కలలకు ప్రతి రూపాలుగా నిలిచాయి.



కేజేపురంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం



- సచివాలయాలతో పల్లెలకు కొత్త శోభ
- గ్రామస్థాయిలోనే అన్ని సేవలు
- మండల కేంద్రానికి వెళ్లే అవసరం లేకుండా పూర్తవుతున్న పనులు
- 11 మంది ఉద్యోగులతో సేవలు

మాడుగుల: గతంలో ఏ చిన్న అవసరమొచ్చినా వ్యవప్రయాసలకు ఓర్చి మండల కేంద్రంలోని ఎమ్మార్వో, ఎంపీడీవో, ఇతర కార్యాలయాలకు వెళ్లవలసి వచ్చేది. ఆయా శాఖల అధికారులు అందుబాటులో లేకపోతే పనులు మానుకుని ఐదారుసార్లు కాళ్లు అరిగేలా తిరిగితే గాని పని పూర్తయ్యేది కాదు. ఇప్పుడా పరిస్థితి లేదు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తీసుకురావడానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారు. ప్రతి రెండు వేల జనాభాకు ఒక కార్యాలయం ఏర్పాటు చేశారు. రూ.43 లక్షల చొప్పున ఖర్చుచేసి ఒక్కో గ్రామ సచివాలయానికి అన్ని వసతులతో కూడిన భవనాలు ఏర్పాటు చేశారు. ప్రతి కార్యాలయంలో 11 మంది చొప్పున ఉద్యోగులను నియమించారు. మండల కేంద్రంలో ఉన్న శాఖలు దాదాపుగా సచివాలయంలో ఉండడంతో ఇప్పుడు మండల కేంద్రాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా గ్రామంలోనే పనులు పూర్తవుతున్నాయి.



కేజేపురం సచివాయంలో పీఎంకిసాన్ పథకం కోసం దరఖాస్తు అందజేస్తున్న బొడ్డేట అప్పారావు

సచివాలయాల్లో ఉద్యోగులు

పంచాయతీ కార్యదర్శి, వీఆర్‌వో, వెల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్, అగ్రికల్చరర్ అసిస్టెంట్, మహిళాపోలీసు, సర్వేయర్, పశువైద్య అసిస్టెంట్, ఏఎన్‌ఎం, విద్యుత్ శాఖకు సంబంధించి లైన్‌మెన్, హార్టీకల్చర్ అసిస్టెంట్.

అందుబాటులో ఉన్న సేవలు

గ్రామ సచివాలయాల్లో ఆదాయ, కుల, జనన, మరణ, వివాహ ధ్రువీకరణ పత్రాలు, మ్యుటేషన్, పోలీసు వెరిఫికేషన్, నో ఎర్నింగ్ సర్టిఫికెట్, సదరం దరఖాస్తు, 1బి, అడంగల్, ఆధార్ కార్డులు, రేషన్ కార్డుల నమోదు, టైటిల్ డీడ్, డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సర్టిఫైడ్ కాపీ, విద్యుత్ కనెక్షన్ కేటగిరీ మార్పు, ఇంటి స్థలం, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డు, అన్ని రకాల పింఛన్లు, వైఎస్సార్ చేయూత, ఆసరా, కాపునేస్తం, వైఎస్సార్ బీమా, అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, జగనన్నతోడు, వాహన మిత్ర తదితర 542 రకాల సేవలు ఒకేచోట అందుతున్నాయి. వీటిలో చాలా వరకు 15 నిముషాల నుంచి 72 గంటల వ్యవధిలో మంజూరవుతున్నాయి.

మండలం - మాడుగుల

- గ్రామాలు 117
- పంచాయతీలు 29
- రెవెన్యూ గ్రామాలు 52
- సచివాలయాలు 23
- 23 సచివాయాల నిర్మాణానికి మంజూరైన నిధులు రూ.9.89 కోట్లు
- నిర్మాణం పూర్తయిన సచివాలయాలు 20
- వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నవి 3
- ఒక్కొక్క సచివాలయంలో సేవలందిస్తున్న ఉద్యోగులు 11 మంది

సర్వే కోసం గ్రామంలోనే దరఖాస్తు



భూములు సర్వే చేయించుకోవాలంటే గతంలో సుమారు రూ.300 ఖర్చు చేసుకుని 10 కిలోమీటర్ల దూరంలో గల మండల కేంద్రం మాడుగులకు వెళ్లవలసి వచ్చేది. అక్కడ తహసీల్దార్, సర్వేయర్ అందుబాటులో లేకపోతే వ్యవసాయపనులు మానుకుని రెండు, మూడు రోజులు తిరగవలసి వచ్చేది. ఇలా రూ.1200 పైగా ఖర్చు అయ్యేది. ప్రస్తుతం భూములను సర్వే చేయించుకోవాలంటే సచివాలయంలో దరఖాస్తు చేస్తే చాలు అన్ని పనులు చకచకా జరిగిపోతున్నాయి. సచివాలయ సర్వేయర్ భూములు సర్వే చేస్తే, వీఆర్వో ఆన్‌లైన్ చేసి, రైతు భరోసా వచ్చేలా చేశారు. వీఆర్వో, సర్వేయర్ సచివాలయంలోనే అందుబాటులో ఉంటున్నారు. ప్రస్తుతం మా గ్రామంలో జగనన్న భూహక్కు పథకంలో భాగంగా సర్వే చేసి పాసుపుస్తకం అందించారు.

– బుదిరెడ్డి వెంకట రమణ, కేజేపురం గ్రామం

మండల కేంద్రానికి వెళ్లే పనిలేదు



పింఛను పొందాలంటే గతంలో మండల కేంద్రానికి వెళ్లి కార్యాలయాల చుట్టూ తిరిగే వారం. ప్రస్తుతం గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేస్తే చాలు పింఛన్ మంజూరవుతోంది. ఇంతకు ముందు విద్యుత్ చార్జీలు వసూలు చేసేందుకు గ్రామంలోకి అధికారులు ఎప్పుడు వస్తారో తెలిసేదికాదు. ఇప్పుడు సచివాలయంలోనే మాకు వీలైనప్పుడు చెల్లిస్తున్నాం. మేము రజకులం కావడంతో సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే జగనన్న చేదోడు పథకం కింద రూ. 10వేల అందజేస్తున్నారు. సచివాలయ వ్యవస్థ తీసుకువచ్చిన నాయకుడు జగన్‌బాబు చల్లగా ఉండాలి. సచివాలయం గ్రామంలోనే ఉండడం చాలా ఆనందంగా ఉంది.

–ఏలూరి వీరమ్మ, మహిళ కేజేపురం.

విస్తృతంగా సేవలు



సచివాలయాలు అందుబాటులోకి రావడంతో గ్రామాల్లోనే అన్ని రకాల సేవలు అందుతున్నాయి. సచివాయాల ద్వారా అంచెలంచెలుగా 540 సేవలు అందుబాటులోకి రానున్నాయి. సచివాలయంలో 11 శాఖలు ఏర్పాటు చేసి, సేవలు అందజేస్తుండడంతో గ్రామీణలకు మండల కేంద్రాలకు రావలసి అవస్థలు తప్పాయి.

–పి.ఎస్.వి.ఎస్. మీనాకుమారి, ఇన్‌చార్జి ఎంపీడీవో మాడుగుల.



సత్యవరం సచివాలయంలో వైఎస్సార్ కల్యాణమస్తు, ఆధార్ కార్డు కోసం దరఖాస్తు చేస్తున్న గ్రామస్తులు



జేడీపేట సచివాలయంలో రెవెన్యూ సమస్యలపై దరఖాస్తులు అందజేస్తున్న గ్రామస్తులు

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



బుక్‌లెట్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించి, మరోసారి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకుందామని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. మున్సిపాలిటీ 17వ సచివాలయంలో నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టీడీపీ పాలనకు, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సుపరిపాలనకు తేడా గమనించాలన్నారు. ఎన్నికల హామీలన్నీ నెరవేర్చామని, కాబట్టే వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించాలని కోరారు. నాలుగున్నరేళ్ల కాలంలో సచివాలయ పరిధిలో రూ.22.76 కోట్లతో లబ్ధిచేకూరిందని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్‌చైర్మన్ తమరాన అప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు ఏకా శివ, నాయకుడు తానేటి సూర్యచంద్ర పాల్గొన్నారు.

ఉపాధి పనులు సద్వినియోగం

మాకవరపాలెం: ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని చామంతిపురం సర్పంచ్ బొడ్డు గోవిందరావు సూచించారు. 2024–25 ఏడాదిలో చేపట్టే కొత్త పనులపై బుధవారం గ్రామసభ నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఈ గ్రామంలో రూ.64 లక్షలతో కొత్తగా పనులు చేపట్టనున్నట్టు చెప్పారు.

27 నుంచి కులగణన

మాడుగుల: మండలంలో ఈ నెల 27వ తేదీ నుంచి వారం రోజుల పాటు కులగణన జరుగుతుందని స్థానిక ఎంపీడీవో మీనాకుమారి బుధవారం తెలిపారు. గ్రామాల్లో కులాల వారీగా ఆర్థిక స్థితిగతులు తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

సందడిగా క్రీస్తురాజు మహోత్సవాలు



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న చర్చి ఫాదర్లు

చోడవరం: గాంధీగ్రామం ఆర్‌సీఎం చర్చిలో క్రీస్తురాజు మహోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. చర్చిలో ఉదయం నుంచి ప్రార్థనలు నిర్వహించారు. విద్యుత్ దీపాలతో చర్చిని సర్వాంగసుందరంగా అలంకరించారు. సాయంత్రం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో శ్రీకాకుళం ఆర్‌సీఎం పీఠాధిపతులు డాక్టర్ విజయ్‌కుమార్, ఫాదర్ ప్రసాద్, ఈసీ డోర్, మార్టిన్ పాల్గొన్నారు. చోడవరం, గాంధీగ్రామం తోపాటు పరిసర గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో క్రైస్తవులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నారులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

అన్నివర్గాల అభ్యున్నతే లక్ష్యం



ఏఎల్ పురంలో లబ్ధిదారులకు బ్రోచర్లు అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కొండలఅగ్రహారంలో ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న అధికారులు, నేతలు



సమ్మచింతలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే బుక్‌లెట్ ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

మాకవరపాలెం/గొలుగొండ/నాతవరం/రోలుగుంట/కె.కోటపాడు/మాడుగుల రూరల్/దేవరాపల్లి/చీడికాడ/నర్సీపట్నం/బుచ్చెయ్యపేట: అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు గెలిపించాలని పలువురు ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. బుధవారం గ్రామ గ్రామాన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించి, పథకాలపై విస్తృతంగా ప్రచారం చేశారు. నాలుగున్నరేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ లబ్ధి వివరాలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు పార్టీ జెండాలను ఆవిష్కరించి, పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు.

- మాకవరపాలెం మండలం కొండల అగ్రహారంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎంపీడీవో సీతామహాలక్ష్మి ఈ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ మండల కన్వీనర్ చిటికెల రమణ, పార్టీ నేతలు పెట్ల భద్రాచలం, పోలిరెడ్డి రమణ, బంగారు నాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.
- గొలుగొండ మండలం ఏఎల్‌పురం మేజర్ పంచాయతీలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నర్సీపట్నం మార్కెట్‌యార్డు చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ నిర్వహించారు. సర్పంచ్, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షురాలు లోచల సుజాత, ఎంపీటీసీ బుల్లిప్రసాద్, నాయకులు లగుడు మురళీ, రమేష్ ఎంపీడీవో డేవిడ్‌రాజు, పార్టీ అధికార ప్రతినిధి పత్తి రమణ పాల్గొన్నారు.
- నాతవరం మండలంలోని సమ్మచింతలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, ఎంపీడీవో హనుమంతరావు సంక్షేమ పథకాల లబ్ధి, అభివృద్ధి పనుల వివరాలతో కూడిన ఫ్లెక్సీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మైనం నాగగోపీ, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ అబ్దుల్‌రజక్, పార్టీ మండల అధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు, గన్నవరం పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొర్లి వరహాలబాబు, సచివాలయ కన్వీనర్ అడిగర్ల నాయుడు, సర్పంచ్ వెలగాడ కొండబాబు పాల్గొన్నారు.
- రోలుగుంట మండలం కొండపాలెంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గొర్లె వెంకటరామన్, ఎంపీడీవో కె.ప్రభాకర్ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ పాతశాల పీఎంసీ చైర్మన్ బంటు పర్దేశి, రోలుగుంట పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ కర్రి వీరునాయుడు, పార్టీ నాయకులు పాచిలి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.
- కె.కోటపాడు మండలం చౌడువాడ–2 సచివాలయం పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, జేసీఎస్ కన్వీనర్ ఏటుకూరి రాజేష్, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ మాజీ డైరెక్టర్ రాజి శ్రీను, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు వంటాకు శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ఎస్.రామునాయుడు పాల్గొన్నారు.
- మాడుగుల మండలంలోని ఎం.కోడూరులో బుధవారం వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తాళ్ళపురెడ్డి వెంకటరాజారామ్, సర్పంచ్ సంజీవిరావు తదితరులు రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మీనాకుమారి, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొల్లవిల్లి రాజేశ్, ఉప సర్పంచ్ గెంజి రాజేశ్‌కుమార్, నాయకులు పడాల అప్పలనాయుడు, చింతా వెంకటనారాయణమూర్తి, పడాల అప్పలనర్సయ్య, పంచాయతీ కార్యదర్శి కె.జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.
- దేవరాపల్లి మండలంలోని పెదనందిపల్లిలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం తదితరలు రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబూరావు, సర్పంచ్ సోమిరెడ్డి సన్నిబాబు, ఎంపీటీసీ రొంగలి నారాయణమ్మ, యువజన అధ్యక్షుడు కర్రి సూరినాయుడు, ఉగ్రాకుల అప్పారావు, రావాడ సూర్యనారాయణ, చిరికి పెద్దినాయుడు, గేదెల వెంకటరావు, కొటాన సత్యం తదితర పార్టీ నాయకులు, ఇంచార్జ్ ఈవోపీఆర్డీ జి. సంతోషి నళిని పాల్గొన్నారు.
- చీడికాడ మండలంలోని జి.కొత్తపల్లి సచివాలయం పరిధిలో ఎంపీపీ కురచా జయమ్మ, జి.కొత్తపల్లి ఎంపీటీసీ కొల్లి నాగమణి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు ఉరికూటి అప్పారావు తదితరులు సంక్షేమ లబ్ధి, అభివృద్ధి పనుల వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కన్వీనర్ ఈర్లె చైతన్య, పార్టీ మండల అధ్యక్షులు గొల్లవిల్లి రాజుబాబు, జెడ్పీటీసీ లాలం శారదాజానకీరాం ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధర్మిశెట్టి స్వాతి కొండబాబు, కొల్లి శ్రీను, పుట్టా రాంకుమార్, కొల్లి నారాయణమూర్తి, వెంకటరావు, పాల్గొన్నారు.
- నర్సీపట్నం మండలం వేములపూడి–1లో నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కాలంటే కార్యక్రమంలో ఎంపీపీ సుర్ల రాజేశ్వరి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయమాధవి, సచివాయల కన్వీనర్ శానపతివెంకటరత్నం,పార్టీనాయకులు గుడివాడ లోవరాజు,ఎంఎల్‌వో సుర్ల చంద్రశేఖర్,సత్తిబాబు పాల్గొన్నారు.
- బుచ్చెయ్యపేట మండలం వడ్డాదిలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసీ దొండా రాంబాబు, వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి మాట్లాడారు. అంతకుముందు సంక్షేమ పథకాల లబ్ధి, అభివృద్ధి పనుల వివరాలతో ఏర్పాటు చేసిన బోర్డును ప్రారంభించారు. అనంతరం పల్లె నిద్ర చేశారు.



కొండపాలెంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వెంకట రామన్



చౌడువాడలో సంక్షేమం, అభివృద్ధి వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ జగన్‌మోహన్



వేములపూడిలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రాజేశ్వరి



ఎం. కోడూరులో ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న రాజారామ్



పెదనందిపల్లిలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రాజేశ్వరీ, జెడ్పీటీసీ సత్యం



జి.కొత్తపల్లిలో సంక్షేమబోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ జయమ్మ, ఉరికూటి అప్పారావు